# తెలంగాణ ప్రభుత్వం

# తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్

**# 6-2-915, 4వ అంతస్తు, వెనుక బ్లాక్, హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్ & ఎస్.బి భవన సముదాయ ప్రాంగణం,**

**ఐసిఐసిఐ బ్యాంక్ ఎదురుగా, ఖైరతాబాద్,**

**హైదరాబాద్-500004 (కార్యాలయ ఫోన్ నంబర్లు: 040-23395675/76/79)**

**నోటిఫికేషన్ నం. B2/643/2024** **తేదీ: 03.01.2025**

## నోటిఫికేషన్

(రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల జాబితాలోని కొన్ని కులాలకు సంబంధించి పేర్లలో మార్పు/ పర్యాయపదాల జోడింపు కోసం కొన్ని ప్రతిపాదనలపై అభ్యంతరాలను తెలుపుటకు)

1. తెలంగాణా వెనుకబడిన తరగతుల కమిషన్ (ఇకపై 'కమిషన్' అని పిలుస్తారు) తెలంగాణ రాష్ట్రంలోని సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతుల జాబితాలో కొన్ని కులాలకు సంబంధించి పేరు మార్పు మరియు పర్యాయపదాలను జోడించాలని అభ్యర్థిస్తూ వివిధ కుల ప్రతినిధులు మరియు సంస్థల నుండి అభ్యర్థనలను పొందియున్నది.

2. తెలంగాణా వెనుకబడిన తరగతుల కమిషన్ చట్టం, 1993 (చట్టం నం.20 1993) సెక్షన్ 9 మరియు 10 ద్వారా పొందుపరచబడిన విధుల నిర్వహణ మరియు సంక్రమించిన అధికారాలను అమలు చేయడంలో భాగంగా, వివిధ కులాల ప్రతినిధులతో ప్రాథమిక సంప్రదింపులు మరియు చర్చల తర్వాత ఈ క్రింది వాటికి సంబంధించి ఆసక్తి మరియు అభ్యంతరాలుగల వ్యక్తులు, ప్రతినిధులు మరియు సంస్థల నుండి అభ్యంతరాలను ఆహ్వానించాలని కమిషన్ నిర్ణయించింది.

| క్ర. సం. | కులం పేరు | తెలంగాణ వెనుకబడిన తరగతుల జాబితాలో గ్రూపు మరియు క్రమ సంఖ్య | ప్రతిపాదనలు |
| --- | --- | --- | --- |

| | | | |
|---|---|---|---|
| 1. | దొమ్మర | గ్రూపు-A, Sl.No.7 | కులం పేరును 'గడ వంశీయ (దొమ్మర)' గా మార్చుట |
| 2. | వంశ రాజ్/ పిచ్చిగుంట్ల | గ్రూపు -A, Sl.No.18 | 'పిచ్చిగుంట్ల' పదం తొలగించుట |
| 3. | తమ్మలి (బ్రాహ్మణేతరులు) (శూద్ర కులం) శివార్చకులు కానివారు మరియు సంగీత వాయిద్యాలు వాయించడం, పూలు అమ్మడం మరియు ఆలయ సేవలో సహాయం అందించడం సంప్రదాయ వృత్తిగా కలవారు. | గ్రూపు -D, Sl.No.29 | 'బ్రాహ్మణేతరులు' మరియు 'శూద్ర కులం' పదాలను తొలగించుట. |
| 4. | బుడబుక్కల | గ్రూపు -A, Sl.No.4 | కులం పేరును 'ఆరె క్షత్రియ జోషి (బుడబుక్కల)' లేదా 'శివ క్షత్రియ (బుడబుక్కల)' లేదా 'రామ జోషి (బుడబుక్కల)' గా మార్చుట. |
| 5. | కుమ్మర లేదా కులాల, శాలివాహన | గ్రూపు -B, Sl.No.8 | 'ప్రజాపతి' ని పర్యాయపదంగా చేర్చుట. |
| 6. | రజక (చాకలి, వన్నార్) | గ్రూపు -A, Sl.No.5 | 'ధోబి' ని పర్యాయపదంగా చేర్చుట మరియు 'వన్నార్' పదాన్ని తొలగించుట. |
| 7. | చిప్పోలు (మేర) | గ్రూపు -D, Sl.No.5 | కులం పేరును 'మేర (చిప్పోళ్లు, మేరు)' గా మార్చుట. |
| 8. | వీరముష్టి (నెత్తికోటల), వీరభద్రీయ | గ్రూపు -A, Sl.No.23 | కులం పేరును 'వీరభద్రీయ (వీరముష్టి, నెత్తికోటల)' గా మార్చుట. |

3. కావున, పైన పేర్కొన్న విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే సదరు వ్యక్తులు, వివిధ ప్రజాప్రతినిధులు మరియు సంస్థలు, నమోదిత మరియు నమోదుకాని సంఘాల వారు, వారి సంబంధిత క్లెయిమ్‌లు/కేసులను, అందుకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్ మరియు సాక్ష్యాలతో సహా **4వ అంతస్తు, వెనుక బ్లాక్, HMWSSB ఆవరణ, ఖైరతాబాద్, హైదరాబాద్-500004** లో ఉన్న కమిషన్ కార్యాలయానికి చేరుకునేలా అన్ని పని దినాలలో అంటే 04.01.2025 నుండి 18.01.2025 వరకు కార్యాలయ వేళల్లో అంటే ఉదయం 10:30 నుండి సాయంత్రం 05:00 వరకు 6(ఆరు) సెట్‌లలో, తెలుగు లేదా ఆంగ్లంలో, 'ధృవీకరణ అఫిడవిట్' జతపరుస్తూ సమర్పించవలసినదిగా కమిషన్ కోరుతున్నది.

4. ఈ నోటిఫికేషన్ మరియు 'ధృవీకరణ అఫిడవిట్' ఫార్మాట్ https://telangana.gov.in/ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

5. ఈ ప్రకటనకు తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ఆమోదం కలదు.

*** తెలుగు అనువాదంలో వచ్చే సందేహాల నివృత్తికి ఆంగ్ల ప్రకటనను ప్రామాణికంగా తీసుకోవాలి.*

**తేది : 03.01.2025**

**సం/- బి. బాల మాయా దేవి, ఐ. ఏ. ఎస్.**
**సభ్య కార్యదర్శి**

# ధృవీకరణ అఫిడవిట్

(కనీసం ఇరవైరూపాయల నాన్-జ్యుడిషియల్ స్టాంపు పేపర్ పై సమర్పించవలెను)

నేను ---------------------------------------------------------- *తండ్రిపేరు/ తల్లిపేరు/భార్య పేరు *శ్రీ/శ్రీమతి-------------------------------------------------------వయస్సు ------- సంవత్సరాలు, వృత్తి----------------------------- నివాసం ఇంటి నెం.------------------------------- *గ్రామం/ పట్టణం-------------------------------------------- జిల్లా --------------------------------------
ఫోన్ నెం. ------------------------------------, ఆధార్ నెంబర్ --------------------------------------
ఇందుమూలంగా ధృవీకరించి ఈ క్రింది విషయాలు తెలియజేస్తున్నాను.

1. నా *వ్యక్తిగత హోదాలో/ సంస్థలో---------------------------------- గా -------------------- తేదీ గల సదరు ప్రకటనలో ప్రస్తావించిన అంశంపై గౌరవ కమిషన్ సమక్షంలో సంబంధిత *డాక్యుమెంట్లు/ఆడియో విజువల్స్/ ఫోటోగ్రాఫ్లు/ రికార్డులు/డేటాతో పాటుగా *అభ్యర్థనలు/ ఆక్షేపణలను నేను దాఖలు చేశాను. ఈ అఫిడవిట్ కు ప్రమాణం చేయడానికి సంస్థ ద్వారా నేను అధీకృతుడను.

2. -------------------- పేరాగ్రాఫ్ లలో నేను పేర్కొన్న వాస్తవాలు నా వ్యక్తిగత పరిజ్ఞానంపై ఆధారపడి వున్నాయని, అవి నిజమని, సరియైనవని నేను నమ్ముచు ప్రమాణం చేయుచున్నాను. -------------- పేరాగ్రాఫ్ లలో నేను పేర్కొన్న వాస్తవాలు ------------------------------నుండి నేను సేకరించిన సమాచారంపై ఆధారపడి వున్నాయి, అవి నిజమని, సరియైనవని నేను నమ్ముచున్నాను. కమిషన్ ద్వారా ధృవీకరణ నిమిత్తం అవసరమైనప్పుడు వాటిని పొందుపరుస్తాను. -------------- పేరాగ్రాఫ్ లలో నేను అభ్యర్థించిన న్యాయపరమైన అంశాలు న్యాయ సలహాపై ఆధారపడి వున్నాయి. అవి సరియైనవి అని నేను నమ్ముచున్నాను.

తేది: ప్రమాణ పూర్వకంగా ప్రకటన చేయు వ్యక్తి సంతకం

నా సమక్షంలో 2025 సంవత్సరం ............... ........ ........ ........ రోజున ధృవీకరించబడింది.
ప్రమాణం చెప్పించే అధికారి పేరు ........ ........ ........ ........ ........ ........ ........ ........
అతని సీల్, చిరునామా ........ ........ ........ ........ ........ ........ ........ ........ ........ ........

**గమనిక :**

1. * గుర్తు ఉన్న చోట మీకు వర్తింపు అయ్యే అంశాలను ఉంచి, వర్తింపు కాని వాటిని కొట్టివేయండి.
2. పైన పేర్కొన్న నమూనా ధృవీకరణ అఫిడవిట్ కేవలం సంబంధిత అంశమునకు మాత్రమే పరిమితమైనది.

3. ప్రమాణం చేసిన ఒరిజినల్ అఫిడవిట్ తో పాటుగా అదనంగా మరో ఐదు అనగా మొత్తం ఆరు (6) ప్రతులను సమర్పించాలి.

** *తెలుగు అనువాదంలో వచ్చే సందేహాల నివృత్తికి ఆంగ్ల ప్రకటనను ప్రామాణికంగా తీసుకోవాలి.*